

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 297 పేజీలు: 8+4 వెల: 6.50



వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత కీలకం: ప్రధాని

ఇక నాటో దేశాలపై రష్యా సైబర్ దాడులు 5




# మిల్లర్ల కోరల్లో అన్నదాత విలవిల

## తెరపై మహిళా సంఘాల కొనుగోలు కేంద్రాల నిర్వహణ

## మిల్ పాయింట్‌లో లారీలోడుకు ఐదు,ఆరు క్వింటాళ్లు దోపిడి

## తాలుంది.. వెనక్కి పంపుతాం అంటూ బ్లాక్‌మెయిల్

## గన్నీబ్యాగ్ బరువు పేరుతో రెండు కిలోలు ఎక్కువ తూకం

## హమాలీపేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఆవిరవుతున్న రైతు కష్టం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :** మిల్లర్లు కొనుగోలు కేంద్రాల్లోని దళారు దోపిడితో అన్నదాతలు విలవిలలాడుతున్నారు. తరుగుపేరుతో మేం ఎంత కోతలు విధిస్తేఅంతకు ఒప్పకొంటావా తిప్పి పంపమంటావా? తేల్చుకో అని రైతుపై ఒత్తిడిపెంచతున్నారు. సూర్యపేట జిల్లా తుంగతుర్తి మండలం గిరిజన రైతు గుగులోతు కీమానాయక్ రీతిలో రాష్ట్రవ్యాప్తంగా రైతులు నిత్యం దోపిడికి గురవుతున్నారు.425 బస్తాలకు మిల్లుకు పంపిన రైతుకు క్వింటాల్‌కుఏడు కిలోలు కోత విధిచారు. దీనితో 13క్వింటాళ్ తరుగు పోతుందని రైతు దంపతులు ఆత్మహత్యయత్నం చేశారు. మహిళా సంఘాలు తెరపై ఉన్నా కొనుగోలు కేంద్రాలలో మిల్లర్లు, దళారీలదే హావాకావడంతో రైతులు నిత్యందోపిడికి గురవుతున్నారు. మహిళా సంఘాల ముసుగులో కొంత మంది బినామిలు కొనుగోలు కేంద్రాల బాధ్యతలు అనధికారికంగా నిర్వహిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం నుంచి రైతును దోపిడి చేయడం ప్రారంభమవుతోంది. ఆరుగాలం ఎండనకా,వాననకా కష్టపడి రైతు కొనుగోలు కేంద్రానికి విక్రయానికి తీసుకొచ్చిన ధాన్యంను సివిల్ సప్లయ్‌శాఖ సరఫరా చేసిన గన్నీ బ్యాగుల్లో నింపి తూకం వేయాల్సి ఉంటుంది. ఒక్కొక్కొ గన్నీబ్యాగుల్లో 40కిలోల మేరకు ధాన్యం నింపి తూకం వేస్తారు. గన్నీబ్యాగు బరువు 600గ్రాములు ఉంటుంది. రైతుధాన్యం నింపిన గన్నీబ్యాగు 40.600 కిలోలు బరువు ఉండాలని ప్రామాణిక నిర్ణయం. రాష్ట్రంలో వానకాలం ధాన్యం సేకరణకు >>2



ఆదివారం రాంచీలో గవర్నర్ గాంగ్వార్‌కు ఎమ్మెల్యేల మద్దతు లేఖను అందజేస్తున్న సోరెన్. చిత్రంలో భట్టి తదితరులు

# జార్ఖండ్ కొత్త సిఎంగా 28న హేమంత్ ప్రమాణం

## గవర్నర్‌ను కలిసి తమ మెజారిటీని తెలిపిన సోరెన్

**రాంచీ, నవంబరు 24:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి లేఖను రాజ్‌భవన్‌లో గవర్నర్ సంతోష్ గాంగ్వార్‌కు అందజేశారు. అనంతరం ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ డానికి తనను ఆహ్వానించాలని కోరుతూఅసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ద్వారా ఎన్నికైన 56 మంది ఎమ్మెల్యేల జాబితాను అందజేశారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీంతో సిఎం హేమంత్ సోరేన్ సారథ్యంలో జార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీకి ఆ రాష్ట్ర ప్రజలు మరోసారి పట్టం కట్టారు. దీంతో రాష్ట్రంలో వరుసగా మరోసారి హేమంత్ సోరేన్ ముఖ్యమంత్రిగా >>2

# ముఖ్యమంత్రి రేవంత్ నేడు ఢిల్లీకి

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కోసం పెద్దలకు పిలుపు

## ప్రియాంక గాంధీ హాజరయ్యే అవకాశం

## ప్రజాపాలన విజయోత్సవాలపై అధిష్ఠానానికి నివేదిక

## కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులపైనా చర్చలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు24:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం మరోసారి ఢిల్లీ వెళ్తున్నారు. సాయంత్రం 4 గంటలకు ఢిల్లీ వెళ్లే అవకాశం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తునా విజయోత్సవాలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా వచ్చేనెల డిసెంబర్ 7కుఏడాది అవుతుండటంతో ఆ రోజు హైదరాబాద్‌లో భారీ బహిరంగసభ నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగాకలిసి ఆహ్వానించనున్నారు. అలాగే విజయోత్సవాల సందర్భంగా సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి కూడా పార్టీ అగ్రనేతలలో ఒక్కరిని రప్పించాలని సీఎం భావిస్తున్నారు. వీరిని కలిసే సందర్భంగా ఈ కార్యక్రమానికి కూడా సీఎం ఆహ్వానించనున్నట్టు తెలిసింది. అనారోగ్య కారణంగా సోనియాగాంధీ రాలేని పరిస్థితి ఉంటే స్పెషల్ గెస్ట్‌గా ప్రియాంకగాంధీని ఆహ్వానించే అవకాశం ఉందని తెలుస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన పనులను సిఎం రేవంత్‌రెడ్డి శనివారం >>2



## ఆటగాళ్లకు కోట్లు.. కోట్లు

### ఐపిఎల్ సీజన్‌లో భారీ 'వెల' పలికిన రిషబ్, శ్రేయస్, వెంకటేష్, అర్ష్‌దీప్ తదితరులు

ఐపిఎల్ 2024 సీజన్‌కు నిర్వహించిన వేలంలో భారత్ ఆటగాడు రిషబ్‌పంత్‌కు అత్యంతభారీ ధర పలికింది. ఈ యేడాది టీమిండియాలోని క్రికెటర్లు ఆశాజనకంగానే ఐపిఎల్ వేలంలో పలు ఫ్రాంచైజీలు దక్కించుకున్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్‌ఎస్జీ) జట్టు ఏకంగా రిషబ్‌పంత్‌ను 27 కోట్ల రూపాయలకు సొంతంచేసుకుంది. పంత్‌కోసం లక్నో, బెంగళూరు జట్లు పోటీపడ్డాయి. చివరకు లక్నో జట్టు రికార్డు ధరకు పంత్‌ను సొంతం చేసుకుంది. టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా పంజాబ్‌కింగ్స్‌కు వెళ్లాడు. వేలంలో ఆతడిని రూ.26.75 కోట్లకు సొంతం చేసుకుంది.

పూర్తి వివరాలు ఆటలో

## ధాన్యం రవాణాలో జాప్యం వద్దు

### కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన మంత్రి ఉత్తమ్ 7

## ఎడతెగని ఉత్కంఠ

### ఇంకా ఖరారు కాని 'మహా' సిఎం 7

### షిండేతోనే చిక్కుంటున్న బిజెపి వర్గాలు

## 1 నుంచి 9 దాకా రోజూ వేడుకలే

### వరుసగా ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు 3

# అదానీ వ్యవహారంపై విపక్షాల యుద్ధం

## వాడివేడిగా అఖిలపక్ష సమావేశం

## నేటి నుంచి పార్లమెంటు.. 16 బిల్లులు ఆమోదించే అవకాశం



**న్యూఢిల్లీ, నవంబరు 24:** పార్లమెంటుశీతాకాల సమావేశాల సందర్భంగా కేంద్రప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వాడివేడిగా సాగింది. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన అఖిలపక్షం ఆదివారం సమావేశం అయింది. పలు పార్టీల సభాపక్ష నాయకులతోపాటు వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి, లోక్‌సభా పక్షనేత మిథున్‌రెడ్డిలుకూడా పాల్గొన్నారు. పోలవరం ఎత్తు,ప్రత్యేక హోదా, వక్ఫ్‌బిల్లు, విశాఖ స్టీలుప్రైవేటీకరణ అంశాలను వైఎస్సార్సీ ఈ సమావేశాల్లో ప్రస్తావించాలని చూస్తున్నారు. సోమవారంనుంచి పార్లమెంటు సీతాకాల సమావేశాలుప్రారంభం అవుతాయి. వక్ఫ్‌చట్టంసవరణ బిల్లు, ఒకే దేశం ఒకే ఎన్నక జమిలి ఎన్నికల బిల్లులతోపాటు మరో 16 బిల్లులను ఆమోదింపచేసుకోవాలనిఎన్డీయే ప్రభుత్వంయోచిస్తోంది. వక్ఫ్ సవరణలు, జమిలి ఎన్నికల చట్టాలనుప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. సమావేశంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్‌రిజిజు పార్లమెంటు ఉభయసభల్లోని రాజకీయ పార్టీల ఫ్లోర్ నేతలతోసమావేశం అయ్యారు. ఆదానిగ్రూప్‌పై అమెరికా మోపిన లంచం ఆరోపణలు, మణిపూర్‌లోని పరిస్థితులు తదితర విషయాలపై ఈసమావేశాల్లో చర్చించాల్సిందిగా కాంగ్రెస్ పిలుపునిచ్చినట్లు ఆపార్టీనేత ప్రమోద్ తివారి అన్నారు. దేశంలో పెరుగుతున్నకాలుష్యం రైలుప్రమాదాలు వంటి విషయాలపైనా చర్చలు జరుపుతామన్నారు. 25వ తేదీనుంచి ప్రారంభం అయి డిసెంబరు 20వ తేదీవరకూ కొనసాగుతాయి. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబరు 26న సమావేశాలు ఉండవని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో పాత పార్లతమెంటుభవనంలోని సంవిధాన్‌సదన్ సెంట్రల్ హాలులో 75వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించనున్నారు. వక్ఫ్‌సవరణ బిల్లుపై ఏర్పాటయిన పార్లమెంటు సంయుక్త కమిటీ ఈనెల 29న తన నివేదికను సమర్పించే అవకాశం ఉంది.




# మేడిగడ్డ విచారణ ఉచ్చులోకి ఇంజినీర్లు

## ప్రాజెక్టు వైఫల్యంపై నేటి నుంచి క్రాస్ ఎగ్జామినేషన్

## రానున్న 18 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు, సీనియర్ ఐఎఎస్‌లు

## ఎఇ క్యాడర్ నుంచి ఇఇ వరకు 52 మందికి ఘోష్ పిలుపు



**హైదరాబాద్, నవంబరు 24,ప్రభాతవార్త:** మేడిగడ్డ వైఫల్యంపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పిసిఘోష్ సోమవారంకు 18 మంది క్షేత్రస్థాయి ఇంజనీర్లు హాజరవుతున్నారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్‌కు విత్తసహాయం చేసిన కన్సార్టియం బ్యాంకులకు కూడా త్వరలోనే తాఖీదులు వెళ్ళే అవకాశం ఉందని చర్చించుకుంటున్నారు. ఎఇ స్థాయి నుంచి ఇఇ స్థాయి వరకు అధికారులు క్రాస్ ఎగ్జామినేషన్ ఎదుర్కొబోతున్నారు. మేడిగడ్డ కుంగుబాటుపై ఇప్పటికే 52 మంది పైగా ఎఇ,ఇఇ అధికారులు జస్టిస్ పిసి ఘోష్ ఆదేశాలమేరకు గతంలో అఫిడవిట్లు దాఖలు చేశారు. వాటి ఆధారంగా రోజుకు కొంత మంది చొప్పన క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. తొలిరోజు 18 మందిని క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారు. నీటిపారుదలశాఖ ఉన్నతస్థాయి ఇంజనీర్ అధికారులను ఇప్పటి క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. జస్టిస్ ఘోష్ శనివారం నుంచే విచారణ ప్రక్రియ మొదలు పెట్టాలని భావించారు. విచారణ ఎదుర్కొనే ఐఎఎస్ అధికారులు మహారాష్ట్ర ఎన్నికల పరిశీలకులు వెళ్లడంతో ఆ నిర్ణయం వాయిదా వేసుకున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు క్రాస్‌ఎగ్జామినేషన్‌కు పెద్ద క్యాడర్ వారిని మాత్రమే చేశారు. ఐఎఎస్ అధికారులలో మొదలు కావాల్సిన క్రాస్ ఎగ్జామినేషన్ కిందిస్థాయి ఉద్యోగులతో షురూ మొదలు పెట్టినట్లు తెలిసింది. ఎఇలు,ఇఇల క్రాస్ ఎగ్జామినేషన్ అనంతరంకూడా రెండు వారాలు నిరాటంకంగా విచారణజరిపి డిసెంబర్ లోగా నివేదిక ఇవ్వాలనే సంకల్పంతో కమీషన్ ఉన్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు చర్చించుకుంటున్నారు. కాళేశ్వరం నిర్మాణంలో భాగస్వాములైన కాంట్రాక్టర్లను వారి సబ్ కాంట్రాక్టర్లను కూడా గతంలో ఇంజనీర్లు ఇచ్చి అఫిడవిట్ల ఆధారంగా పిలిచే అవకాశం ఉంది. అనంతరం అకౌంట్స్ విభాగం అధికారులను కూడా విచారణకు పిలుస్తారు. కాళేశ్వరంపై అఫిడవిట్లు ఇచ్చిన సాగునీటి నిపుణులు వి.ప్రకాశ్‌రావు, రఘులను కూడా విచారణకు పిలిచే అవకాశం ఉంది. కేంద్రజలశక్తి సలహాదారు వెదిర శ్రీరాంను మళ్ళీ పిలిచే అవకాశం పై ఇదమిద్దంగా నిర్ణయం తీసుకోలేదని తెలిసింది. అవసరం బట్టి ఆయనను పిలిచే అవకాశం ఉందాలేదా అనేది అనిశ్చితిగా ఉంది. ఎన్‌డిఎస్‌ఎ, సిడబ్ల్యుసి, కాగ్ అధికారులను పిలిచే అవకాశం ఉండొచ్చని తెలిసింది. అయితే మేడిగడ్డకు ఫైనాన్స్ చేసిన సంస్థలకు కూడా తాఖీదులు వెళ్ళే అవకాశం ఉందని తెలిందే. వీరిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశాక ఐఎ ఎస్ అధికారులను రిటైర్డు ఐఎఎస్ అధికారులను కూడా విచారణకు పిలుస్తారు.అనంతరం నాన్ అఫియల్‌ను పిలిచే అవకాశం ఉంది. పిసిఘోష్ బహిరంగ విచారణకు ప్రజల నుంచి వచ్చిన అఫిడవిట్లపై కూడా ఆయన విచారణ చేస్తారు. ఎన్‌జివోలు, ఇతర వ్యక్తులు కూడా ఈ అంశంపై నిర్ణీత గడువులో పిటిషషన్ దాఖలు చేసిన వారిని కూడా పిలిచి ఈ దఫా విచారణ చేయనున్నారు.

## రేవంత్ హయాంలో మళ్లీ మొదలైన నిర్బంధాలు

### 29న ఘనంగా దీక్షా దివస్ నిర్వహించాలి: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు24:** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు మళ్ళీ వచ్చాయన్నారు. కేసీఆర్ స్పూర్తితో కాంగ్రెస్ కబంద హస్తాల నుంచితెలంగాణ ప్రజలను కాపాడు >>2



# చౌక బేరమా! తలకు భారమా?

**హైదరాబాద్, నవంబరు24 (ప్రభాతవార్త):** 'తాదూర కంత లేదు మెడకో డోలు" అన్నట్లుంది ఆ యూనివర్సిటీ వ్యవహారం. ఉన్న విద్యార్థులకే సరైన సదుపాయాలు కల్పించలేకున్నా కొత్తవారి కోసం ఆ యూనివర్సిటీ వెంపర్లాడడం కన్పిస్తుంది. అన్ని నిబంధనలను పాతరేసి కొత్తగా కొంతమంది విద్యార్థులను చేర్చుకున్నా, తీరా ఆనక నిబంధనలు ఒప్పుకోకో, అనుమతులు లేవనో వారి అడ్మిషన్లు రద్దు చేస్తే వారంతా రోడ్డున పడిపోతారు. అంతేగాదు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చి (ఐకార్) కానీ ఏ కారణం చేతనైనా ఆ యూనివ ర్సిటీకి అనుమతులు రద్దు చేయాల్సి వస్తే మొత్తం యూనివర్సిటీకే అప్రదిష్ట. తీరా చేరాక అక్కడ చదివే విద్యార్థినీ విద్యార్థులంతా లబోదిబోమనాల్సిందే. ఈ మాత్రం ధర్మ సూక్ష్మం తెలియక చేస్తున్నారని అనుకోలేం. వివరాల్లోకివెళ్తే తాజా పరిస్థితిలో వ్యవసాయ కళాశాలల్లో సీట్లకు భారీ డిమాండ్ ఉన్న మాట నిజమే. ఆచార్య జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్స రంలో బీఎస్సీ ఆనర్స్ అగ్రికల్చర్ ఏకంగా 200 సీట్లను ఏకపక్షంగా పెంచేసిందని భావిస్తున్నారు. అంతకు ముందు ప్రకటించినవి 227 సీట్లు. గతంలో సెల్ఫ్ ఫైనా న్స్ కోటా స్కీమ్‌లో విద్యార్థులను ఫీజులు తగ్గించి స్పెషల్ కోటాగా కొత్త సీట్లు ప్రకటించారు. త్వరలో తాజాగా పెంచిన సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. తీరా పెరిగిన సీట్లకు కొత్త వారు జాయిన్ అయితే వారు నిజానికి అలా అనుమతి లేని సీట్లకు ప్రవేశాల్లో జరిగితే, వారు ఫీజులు చెల్లిస్తే వాటి మీద తత్వం తెలియక విద్యా ర్థుల పరిస్థితి ఆకాశం వైపు చూసుకోవాలిందే. సాధారణంగా వ్యవసాయ కళాశాలలు >>2



### వర్సిటీలో ఫ్యాకల్టీ సమస్య లేదు

-విసి ప్రొఫెసర్ జానయ్య 2

### ఆ వర్సిటీలో నిబంధనలకు పాతర..

### కొత్త సీట్లకు జాతర..

### సిబ్బంది లేకుండా స్టూడెంట్లను పెంచడంలో మతలబేమిటో?

### అంతా 'మాయ'గా మారిన విద్యా నిలయం!



## హైదరాబాద్‌లో గాలి పీల్చాలంటే భయం.. భయం

### పడిపోయిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు24:** హైదరాబాద్ నగరంలో పరిస్థితి చేయి దాటిపోతోందని వాతావరణ పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఢిల్లి మెట్రో నగరంలో అమలు చేస్తోన్న సరి, బేసి సంఖ్యల విధానాలను ఇక్కడ పాటించక తప్పదన్నదని >>2



## గంటల్లో ఛేదించిన నీలోఫర్ పసిందు కిడ్నాప్ కేసు

### ఊపిరిపీల్చుకున్న పోలీసులు

**హైదరాబాద్ (గోషామహల్), నవంబరు 24, ప్రభాతవార్త:** చికిత్స నిమిత్తం నీలోఫర్ ఆసుపత్రి వచ్చిన పసికందును ఓ గుర్తుతెలియని మహిళ ఎత్తుకుని వెళ్లిన సంఘటన నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. శనివారం జహీరాబాద్ ప్రాంతానికి చెందిన హసీనాబేగం, గఫార్ దంపతులకు నెల రోజుల క్రితం మగశిశువు జన్మిం చాడు. చికిత్స నిమిత్తం నీలోఫర్ ఆసుపత్రికి వచ్చారు. కాగా ఆసుపత్రిలో కూర్చున హసానాబేగంను ఓ గుర్తుతెలియని మహిళ తాను ఆసుపత్రి సిబ్బందినని నమ్మించి బాబును తీసుకుని అక్కడి నుంచి ఉడాయించింది. కేసు నమోదు చేసుకున్న నాంపల్లి పోలీసులు సిసి కెమేరా ఫుటేజ్‌ల ద్వారా పరిశీలించారు. ఆ పసికందును కర్నూల్ వైపు తరలిస్తున్నారని గుర్తించిన పోలీసులు ముందుగా జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఉండవెల్లి, అలంపూర్, మానవపాడు చెందిన ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూర్ టోల్గేట్ సమీపంలో వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. ఆదివారం తెల్లవారు జామున మూడున్నర గంటలకు ఓమ్నివ్యాన్‌లో ముగ్గురు చిన్నారులతోపాటు ఆరుగురు కలిసి తీసుకువెళ్తున్నట్లు గుర్తించారు. ఆరుగురు కిడ్నాపర్లకు అదుపులోకి తీసుకుని నాంపల్లి పోలీసులకు అప్పగించారు. అనంతరం నాంపల్లి పోలీసులు పసికందును సురక్షితంగా తల్లి హసీనాబేగంకు అప్పగించారు.

# ఉక్రెయిన్‌కు రష్యా అణ్వాయుధ హెచ్చరిక

### 1957నాటి ఐసిబిఎం మిసైల్ ప్రయోగం విజయవంతమవడంతో నాటో దేశాల్లో వణుకు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** అమెరికాతో పాటు నాటో దళాల అండతో తమపై యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్‌ను దారికి తెచ్చేందుకు రష్యా అణ్వాయుధ ప్రయోగానికి సంబంధించిన హెచ్చరిక చేసింది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పై ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి (ఐసిబిఎం)తో పాటు రష్యా సొంతంగా అభివృద్ధి చేసిన ఆర్మీ ట్రా క్టికల్ మిస్సైల్ సిస్టం (ఎటిఎసిఎంఎస్)తో పాటు లక్ష్యాలను ఖచ్చితంగా ఛేధించే ధీర్ఘ శ్రేణి మిస్సైల్ స్టార్మ్, షాడోలను రష్యా ప్రయోగించడం గమనార్హం. ఇందులో ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి వల్ల ఎక్రెయిన్‌లోని డ్నిప్రో నగరంలో తీవ్రంగా విధ్వంసం జరిగిందని ఆ దేశం వెల్లడించింది. ఈ ఖండాంతర క్షిపణిని అంతర్జాతీయ యుద్ధ ని పుణులు రష్యన్ సాలిడ్ ఫ్యూయిడ్ ఇంటర్నేషనల్ బాలిస్టిక్ మిస్సైల్‌గా పిలుస్తుంటారు. ఈ మిస్సైల్‌లో సాధారణ పేలుడు పదార్థాలే వున్నా విధ్వంసం మాత్రం అపారంగా వుంటుంది. ఈ మిస్సైల్‌ను వాస్తవానికి అణ్వాయుధాలను మోసుకువెళ్లేందుకు వాడతారని నిపుణులు చెబుతున్నారు. దీనిని ఆర్‌ఎస్ 26 ఆర్‌యుబిఈజడ్‌హెచ్‌గా పిలుస్తారు. ఉక్రెయిన్‌లోని డ్నిప్రో నగరం ఉక్రెయిన్ ఫ్రంట్‌లైన్ దళాలు వున్న ప్రాంతానికి కేవలం వంద కిలోమీటర్ల దూరంలోనే వుండడం గమనార్హం. కాగా ఆర్‌ఎస్ 26 ఆర్‌యుబి ఈజడ్‌హెచ్‌ను రష్యా ఎంఐఆర్‌వి (మల్టిపుల్ ఇండిపెండెంట్‌లి రింట్రీ వెహికల్ (ఎంఐఆర్‌వి) టెక్నాలజిని వాడి ప్రయోగించిందని యుధ రంగ నిపుణులు చెబుతున్నారు. రష్యాలోని అస్ట్రఖాన్ అనే ప్రాంతం నుంచి ఆర్‌ఎస్ 26 ఆర్‌యుబిఈజడ్‌హెచ్‌ను ప్రయోగించారని తేలింది. అస్ట్రఖాన్ నుంచి ఉక్రెయిన్‌లోని డ్నిప్రో నగ రం మధ్య గల దూరం వెయ్యి కిలోమీటర్లు. కాగా ఆర్‌ఎస్ 26 ఆర్‌యుబిఈజడ్‌హెచ్ రేంజి 5500 కిలోమీటర్లు. 5500 కిమీటర్ల దూరం వరకు గల లక్ష్యాన్ని సు నాయసనంగా ఛేధించగలిగే ఆర్‌ఎస్ 26 ఆర్‌యుబిఈజడ్‌హెచ్ ఖండాంతర క్షిపణిని రష్యా వెయ్యి కిలోమీటర్ల దూరంలో గల డ్నిప్రో నగరంపై ప్రయోగించి విధ్వంసా న్ని సృష్టించింది. వాస్తవానికి ఆర్‌ఎస్ 26 ఆర్‌యుబిఈజడ్‌హెచ్ ఏక కాలంలో ఆరు అణ్వాయుధ వార్ హెడ్‌లను మోసుకెళ్లే సామర్థ్యం వుంది. అయితే అణ్వాయుధ వా ర్ హెడ్‌లకు బదులు సాధారణ పేలుడు పదార్థాలను వాడిన రష్యా డ్నిప్రో నగరంపై విధ్వంసాన్ని సృష్టించింది. వాస్తవానికి ఆర్‌ఎస్ 26ఆర్‌యుబిఈజడ్‌హెచ్ ఈ నాటిది కాదు. 1957 మే నెలలో రష్యా అప్పట్లో సోవియల్ యూనియన్ హయాంలో రూపొందించింది. 1957 తరువాత పలుసార్లు లక్ష్యాలను ఛేధించేందుకు పరీక్ష లు జరిగినా శత్రు దేశంపై ప్రయోగించింది మాత్రం ఇదే తొలిసారిగా నిపుణులు చెబుతున్నారు. రష్యా తన శత్రుదేశంపై ఆర్‌ఎస్ 26 ఆర్‌యుబిఈజడ్‌హెచ్ ప్రయోగం కోసం ఎంఐఆర్‌వి టెక్నాలజిని వాడడం కూడా ఇదే మొదటిసారిగా చెబుతున్నారు. కాగా డ్నిప్రో నగరంలోని క్షిపణుల తయారీ కేంద్రంపై రష్యా ప్రయోగిం చిన ఖండాం తర క్షిపణి ఆర్‌యుబిఈజడ్‌హెచ్ ప్రయోగ కేంద్రం నుంచి బయలుదేరిన ఐదు నిమిషాల వ్యవధిలోనే విరుచుకుడి నామరూపాల్లేకుండా చేసింది. ఆర్‌ఎస్ 26 ఆర్‌యు బిఈజడ్‌హెచ్‌తో పాటు రష్యా మరో ఐదు హైపర్ సోనిక్ మిసైళ్లను ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై ప్రయోగించి అక్కడా విధ్వంసాన్ని సృష్టించింది. మొత్తం మీద రష్యా తా ను అనుకున్న దానిని పూర్తి చేసిందని నిపుణులు చెబుతున్నారు. ఎప్పుడో 1957 కాలం నాటి ఖండాంతర క్షిపణిని సరిగ్గా పనిచేస్తుందా...? లేదా...? అనే విషయాని న ఉక్రెయిన్‌పై దాడి ద్వారా తెలుసుకోగలిగిందని, దీంతో పాటు ఎంఐఆర్‌వి టెక్నాలజి కూడా కచ్చితంగా పనిచేస్తుందనే విషయాన్ని దీని ద్వారా నిర్ధారించుకుందని అం తర్జాతీయ యుద్ధ నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో తమ దేశంపై అమెరికా ఇచ్చిన క్షిపణులతో ఉక్రెయిన్ దాడులకు దిగితే కచ్చితంగా అణ్వాయుధాలతో ఆర్‌యు బిఈజడ్‌హెచ్ ద్వారా దాడులకు పాల్పడతామని రష్యా హెచ్చరించిందని వారంటున్నారు.



ఉక్రెయిన్‌పై రష్యా ప్రయోగించిన ఖండాంతర క్షిపణి

## ఎడతెగని ఉత్కంఠ

### ఇంకా ఖరారుకాని 'మహా' సిఎం

### షిండేతోనే చిక్కంటున్న బిజెపి వర్గాలు



**ముంబయి, నవంబరు 24:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరన్నది ఇప్పటికీ అనిశ్చితంగానే ఉంది. అత్యధికమెజార్టీ స్థానాలు దక్కించుకుని మహాయుతిప్రభుత్వం వెనువెంటనే ఏర్పాటవుతుందన్న తరుణంలో ఇప్పటికీ ఖరారుకాకపోవడం వల్ల కేడర్‌లో అసహనం కూడా పెరుగుతోంది. అటు నేతల్లోను ఉత్కంఠపెరుగుతోంది. ఎవరికివారు ముఖ్యమంత్రి పదవికోసం తమవంతు లాబీయింగ్‌చేస్తున్న తరుణంలో ఇపుడు కొత్త వార్తలువెలుగులోకి వచ్చాయి. మహారాష్ట్ర సీఎం పోస్టుకోసం దేవేంద్రఫడ్నవిస్‌ను ఎంపికచేసేందుకు బిజెపి సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్‌ఎస్‌తోపాటు ఎన్సీపీ అధినేత అజిత్‌పవార్‌కూడా లాబీయింగ్‌చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్‌షిండేకంటే తనకు ఫడ్నవిస్‌తోనే ఎక్కువ చొరవ ఉందని అందువల్ల తమ పార్టీ విభాగానికి ఫడ్నవిస్ సీఎం కావాలనే కోరుకుంటున్నట్లు కూడా పవార్ ఇటీవల తన పార్టీ ఎమ్మెల్యేలతోనిర్వహించిన సమావేశంలో వెల్లడించినట్లు సమాచారం. అంతేకాకుండా అవసరమైతే ఒక తీర్మానంచేసి ఎన్డీయే హైకమాండ్‌కు పంపించాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోపక్క ఏక్‌నాథ్‌షిండే 57 స్థానాలతో గెలిచి బిజెపికి విధేయుడుగా ఉండటం వల్ల ఆయన్ను కాదనకపోవచ్చని చెపుతున్నారు. అయితే ఎన్నడూలేనివిధంగా 132 స్థానాలతో బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా నిలిచినా మ్యాజిక్‌మార్కు 145కి కొద్దిగామాత్రమే తగ్గింది. అటు స్వతంత్రులు, చిన్నపార్టీల ఎమ్మెల్యేలను కలుపుకుంటే పెద్దగా ఈ రెండు విభాగాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండకపోవచ్చన్న భావన బిజెపిలో వ్యక్తం అవుతోంది. ఒకసారి ముఖ్యమంత్రిగాప్రమాణం చేసిన తర్వాత ఎమ్మెల్యేలను తమ మెజార్టీమార్కును అధిగమించేందుకు తమవైపునకు తిప్పుకోవచ్చన్న ధీమాతో బిజెపి ఉంది. అయితే 72 గంటల్లోగా ప్రభుత్వం ఏర్పాటుకావాల్సి ఉంది. మహారాష్ట్రపరిస్థితికి వచ్చేసరికి రాష్ట్రపతిపాలన అవసరం ఉండదని ఈలోపే తేలిపోతుందన్న ధీమా కూడా వ్యక్తం అవుతోంది.దేశ ఆర్థికరాజధాని బృహన్‌ముంబయి మున్సిపల్‌ఎన్నికలు సమీపంలోనే ఉండటంతో అభ్యర్థిని మార్చకుండా షిండేనే కొనసాగించినా ఆశ్చర్యంలేదు.

## చిన్నకాళేశ్వరం ప్రాజెక్టుకు ఎట్టకేలకు మోక్షం

### రూ.571.57 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

### 45వేల ఎకరాలకు అందనున్న సాగునీరు

**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గమును సాగునీటి తాగునీటి సమస్యను తీర్చే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక కృషితో రూ. 571.57కోట్లు ప్రభుత్వంచే మంజూరు చేయించి నియోజకవర్గంలోని 5మండలాల ప్రజలకు తాగునీరు సాగునీటి సమస్యలేకుండా శాశ్వత పరిష్కారం చూపి తన చిరకాల కోరికను నేరవేర్చుకున్న మంత్రి శ్రీధర్‌బాబును మంథని ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు శంఖుస్థాపన జరుగగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చిన్నకాళేశ్వరం ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేయగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం శ్రీధర్‌బాబు పది సంవత్సరాలు పోరాటం చేసి తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 571.57కోట్లు మంజూరు చేయించి మంత్రి శ్రీధర్‌బాబు తన చిరకాల కోరికను నెరవేర్చు కున్నట్లు అయింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మహాదేవపూర్, కాటారం, మహాముత్తారం, మల్హర్, పలిమెల మండలాలకు చెందిన 45వేల ఎకరాల వ్యవసాయ భూమి సస్యశ్యామల మవుతుంది. అదేవిధంగా ఈ ప్రాజెక్టునుండి అర టిఎంసి నీటిని తాగునీటి సరఫరా కోసం ఉపయోగించనున్నారు. గోదావరి నుండి అప్రోచ్ కెనాల్‌ద్వార నీటిని తరలించి కన్నెపల్లి వద్ద 1వ పంప్‌హౌజ్ ద్వార 4.2టిఎంసిల నీరు దిగువన 2వ పంప్‌హౌజ్‌కు నీరు సరఫరా అవుతుంది. ఇక్కడి నుండి మందిరం చెరువు, ఎర్రచెరువుకు నీరు సరఫరా అవతుంది. మిగిలిన నీరు కాటారంలో ఏర్పాటు చేసే రెండవ పంప్‌హౌజ్ ద్వార గారెపల్లి, పోలారం, తాండ్ర, యోల్లాపూర్, కొత్తపల్లి,రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మళ్లపల్లి,వీరాపూర్, గూడూరు చెరువులకు గోదావరి జలాలు చేరేవిధంగా ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నారు.



## సమగ్రకుటుంబ సర్వేలో పూర్తి వివరాలు సేకరించాలి

### ఎన్యూమరేటర్లకు డిప్యూటీ సిఎం భట్టి కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** సమగ్ర కుటుంబ సర్వేలో డోర్ లాక్ ఉన్న వారికి, వలసలు వెళ్లిన వారి వివరాలను కూడా సేకరించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆది వారం జార్ఖండ్ రాజధాని రాంచీ నుంచి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై భట్టి విక్రమార్క వర్చువల్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైనది ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అధికారులను డిప్యూటీ సిఎం ఆదేశించారు. సర్వేపై ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లుకు పలు సూచనలు చేశారు. డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది అందుకు వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాని తెలిపారు. కాగా పనులకు వెళ్లిన వారు సమగ్ర కుటుంబ సర్వే ఎన్యూమరేటర్లు వచ్చినప్పుడు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఆందోన చెందుతున్నారు. ఈ తరుణంలో భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. సర్వే గురించి సమాచారం ఇవ్వాలని అధికారులకు తెలిపారు.

## ధాన్యం రవాణాలో జాప్యం వద్దు

### కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన మంత్రి ఉత్తమ్

### హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి సుడిగాలి పర్యటన

**ప్రభాతవార్త, సూర్యాపేట:** కోదాడ, హుజూర్నగర్ ప్రాంత ప్రజలు ఎంతగానో ఆదరించారు. మూడు దశాబ్దాలుగా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటు న్నారు. ఎన్నికల్లో ఆశీర్వదిస్తున్నారు. తనపై ప్రజలు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయను. అభివృద్ధిలో రాజీ పడను. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తాను. అభివృద్ధి ప్రజలకు చేసి చూపించి వారి ఆదర అభిమానాలతో ముందుకు సాగుతానని రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి నల మాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్నగర్ నియోజకవర్గంలో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు. చింతలపాలెం, మేళ్లచెరువు, మఠంపల్లి, హుజూర్నగర్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి ఉత్తం మాట్లాడారు. రాష్ట్రంలో చివరలో ఉన్న చింతలపాలెం, మఠంపల్లి మండలాలను అభివృద్ధి పథంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. చింతలపాలెం మండల కేంద్రంలో 2.62 కోట్ల రూపాయలతో నిర్మించే తాసిల్దారు కార్యాలయము, 2.98 కోట్లతో నిర్మించే మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయము, 2.38 కోట్ల రూపాయలతో నిర్మించే పోలీస్ స్టేషన్ కార్యాలయాల భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మేళ్లచెరువు నుండి చింత్రాల రోడ్డు విస్తరించే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంత ప్రజలు తనను గుండెల్లో పెట్టుకొని చూసుకున్నారని వరుసగా గెలిపించాలని గుర్తు చేస్తూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం సంతోషంగా ఉందన్నారు. కిష్టాపురం క్రాస్ రోడ్డు వద్ద 15 కోట్ల రూపాయ లతో చేపట్టిన రహదారి విస్తరణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన సమస్య లుంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే నిధులు మంజూరు చేయిస్తానని మరమ్మతులు జరిపిస్తానని హామీ ఇచ్చారు. 80 కోట్ల రూపాయలతో హుజూర్‌నగర్ నుండి మట్టపల్లి వరకు నిర్మించే డబల్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. సమయానికి లారీలు రావడం లేదంటూ ఫిర్యాదు చేయడంతో స్పందించిన మంత్రి వెంటనే ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తేమ శాతం యంత్రాన్ని మంత్రి పరిశీలించారు.



## రాజ్‌భవన్‌లో మెగామెడికల్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ప్రారంభించిన గవర్నర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** రాజ్‌భవన్‌లో మెగా మెడికల్ స్క్రీనింగ్ క్యాంప్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదివారం ప్రారంభించారు. కాళోజీ నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, నేషనల్ సర్వీస్ స్కీమ్ సహకారంతో రాజ్ భవన్ సిబ్బంది కుటుంబాల ప్రయోజనం కోసం ఈ మెగా మెడికల్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. రెగ్యులర్ హెల్త్ స్క్రీనింగ్‌ల ప్రాముఖ్యతను గవర్నర్ నొక్కిచెప్పారు. రాజ్ భవన్ పరివార్ సభ్యులతో వ్యక్తిగతంగా సంభాషించారు, వారి శ్రేయస్సు పట్ల ఆయనకున్న తన శ్రద్ధను కనబరిచారు.. కేఎన్‌ఆర్‌యూహెచ్‌ఎస్‌కు చెందిన వైద్యులు, సాంకేతిక నిపుణులు, పారామెడికల్ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం ఈ శిబిరంలో తమ సేవలను అందించింది. ఈ కార్య క్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి. వెంకటేశం, గవర్నర్ జాయింట్ సెక్రటరీ జె. భవానీశంకర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఫామ్ హౌజ్‌లో అక్రమ నిర్మాణాలు

### కమెడియన్ అలీకి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబరు 24:** ఫామ్ హౌజ్‌లో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలపై టాలీవుడ్ కమెడీయన్ అలీకి నోటీసులు అందాయి. వివరాలలోకి వెళితే వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం ఎక్మామిడి పంచాయతీ పరిధిలో సినీ నటుడు అలీ ఫామ్ హౌస్ ఉన్న సంగతి తెలిసిందే. అయితే.. ఫామ్ హౌజ్ లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామ సెక్రెటరీ శోభారాణి నోటీసులు జారీ చేశారు.ఈ మేరకు తాజాగా సినీనటుడు అలీకి నోటీసులు అందాయి. దీనిపై లాయర్ ద్వారా సమాధానం చెప్పేందుకు టాలీవుడ్ కమెడీయన్ అలీ రెడీ అవుతోన్నట్లు సమాచారం.

## ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

### రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, బ్యూరో నవంబరు 24, ప్రభాతవార్త:** ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయా లని రాష్ట్ర వ్యవ సాయ, మార్కె టింగ్, సహ కార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అ న్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ 15 డివిజన్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెలుగుమట్ల అర్బన్ పార్కు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వెలుగుమట్ల అర్బన్ పార్కుకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం నాణ్యతతో ఉగాది నాటికి పూర్తి చేయాలని సం బంధిత అధికారులకు,ఏజెన్సీలకు సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో వెలుగుమట్ల అర్బన్ పార్కుకువచ్చి కొంత సమ యం ప్రశాంతంగా గడిపేలా దీనిని అభివృద్ధి చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్‌స్థలం ఎక్కడివరకు ఉందో సర్వేచేసి ప్రహరీ ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

## మూసీ ప్రక్షాళనతో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరు

### అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోపే అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి

### త్వరలో హుజూర్‌నగర్, కోదాడకు రైల్వేలైన్ల ఏర్పాటు : మంత్రి ఉత్తమ్

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త:** మూసీ ప్రక్షాళనతో ప్రభుత్వం తీసుకుంటున్న ఆక్రమణల తొలగింపు చర్యల వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు, త్రాగునీరు సమృద్ధిగా అందించే ప్రయత్నం చేస్తున్నామని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రజా పరిపాలన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అభివృద్ధి, సంక్షేమంపై నజర్ పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. సాగర్ ఎడమ కాలువ కింద భూములకు రెండు పంటలకు నీళ్లు అందించి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. జన వరి చివరి నాటికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామన్నారు. యావత్ భారతదేశంలోనే ఎక్కడాలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. తెలంగాణ ధాన్యం దిగుబడిలో 66.7 లక్షల ఎకరాల్లో 40 లక్షల రైతాంగం రికార్డు స్థాయిలో ధాన్యం పండించారని ఇది దేశ చరిత్రలోనే గొప్ప రికార్డు అన్నారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామన్నారు. జనవరి 10 వరకు కొనుగోలు కేంద్రాలు పని చేస్తాయని, రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి రూ.500ల బోనస్ పొం దాలన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో పెండింగ్ ప్రాజెక్టులను, దెబ్బతిన్న కాలువలను పట్టించుకోలేదని నీటిపారుదలశాఖను భ్రష్టు పట్టించారని విమర్శించారు. కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్‌లో ప్రభుత్వం నిర్వహించే అనేక లిఫ్టులను గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి రైతులను మోసం చేసిందన్నారు. నీటి లభ్యత ఉ న్న చోట్ల లిఫ్టులను ఏర్పాటు చేయడంతోపాటు సాగర్ కాలువలను ఆధునీకరణ చేసి చివరి భూములకు నీరందించి రైతులను ఆదుకుంటామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి ఎస్సీ వర్గీకరణ విషయంలో నియమించిన కమీషన్ తుది నివేదిక రాగానే వర్గీకరణ అమలు



సిఐ కె.ఏడుకొండలు తల్లిని సత్కరిస్తున్న సుఖేందర్‌రెడ్డి, జయప్రకాష్ నారాయణ్, లక్ష్మీనారాయణ తదితరులు

## లక్ష్యముంటే సాధన సులువే

### శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 24, ప్రభాతవార్త :** విద్యార్థులు, యువతరం లక్ష్యంతో కలగనండి... దానివైపు ప్రయాణం చేయండి.... ఓటమికి భయపడొద్దు.... సాధన, చేసేపని ముఖ్యమని, లక్ష్యముంటే సాధన సులువేనన్న తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగమంటే గ్యారెంటీ.. పనిచేయకున్నా జీతమొస్తది.. మీదంగ లంచమొస్తది అనే దృక్పథం మార్చుకోవాలని హితవుపలికారు. విద్యార్థులకు చదువు ప్రభుత్వ ఉద్యోగ సాధనే లక్ష్యంగా ఉంది కానీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగాలు 4లక్షలు, ఔట్‌సోర్సింగ్.. కాంట్రాక్ట్ అన్నీ కలిపితే 9లక్షలు దాటవని, మరి రాష్ట్ర జనాభా 4కోట్లని తెలిపారు. ఈ వ్యవస్థలో మనము మనబాధ్యత ఏమిటనే ఆత్మవిమర్శ చేసుకొనే ఏస్థాయిలో ఉన్నవారూలేరని, బాధ్యతారాహిత్యం నడుస్తుందని వాపోయారు. ప్రభుత్వ ఉద్యోగం కావాలి.. అనుకున్న స్థానంలో ఉండాలి.. పని తక్కువచేయాలి.. పైసలు ఎక్కువరావాలి అనే ఆలోచన మారాలన్నారు. ఇక రాజకీయ విషయమైతే ఎంత దుర్భలమో చెప్పనే అక్కరలేదంటూ తన రాజకీయ ప్రస్థానాన్ని ఉదహరించారు. అభ్యర్థి డబ్బే ప్రధాన అర్హతతప్ప సేవాభావం, ప్రజలతో తత్సంబంధాలు కాదు.. ఇది రాజకీయ పార్టీలకు, దేశానికి మంచిది కాదన్నారు. నేటి పరిస్థితులు చూస్తుంటే రాజకీయం భ్రష్టుపడిపోయింది.... ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా ప్రచారానికి లోనయ్యే పరిస్థితొచ్చింది.... ఇన్ని స్కాములు జరుగుతున్నాయంటే రాజకీయ నాయకులదేనని తప్పుపట్టను.. అధికారులూ కీలకపాత్రధారులే అన్నారు. ఎవ్వరూ తప్పుచేయకుండా ఉండాలంటే శాసనవ్యవస్థలోని అధికార యంత్రాంగం నిజాయితీతో పనిచేస్తేనే సాధ్యమౌతుందని, సిఐ ఏడుకొండల మిషన్ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. జయప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ అధికారం, పదవులు ముఖ్యంకాదు చేసే వృత్తి పని సమాజంలోని వారిని పనికొచ్చేదై ఉండాలన్నారు. ఏవోవో పరీక్షలు వ్రాసి మార్కులొస్తే ఏంబతుకులు బాగుపడతాయి... ప్రజలకు ఏదోవొక సేవందించే శక్తిరావాలి.. డిగ్రీ కాగితంతో ఉద్యోగాలురావు.. అవకాశమున్న ప్రతీచోట పోటీపడండి. ప్రభుత్వ ఉద్యోగమే మార్గమనుకోవద్దు.. ఓటేస్తే ఉద్యోగాలిస్తామని పచ్చిఅబద్దాలతో మోసం చేస్తున్నవారిని చితకబాదండి.. ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించండి.. ఎక్కడా 3శాతానికిమించి ప్రభుత్వ ఉద్యోగాలుండవని గుర్తించండి. కళ్లుతెరవండి.. మేధస్సు వికసించనివ్వండి.. బతుకులు సార్థకంచేసుకొండి... పుట్టిన సమాజహితం కోసం పోరాడండని పిలుపునిస్తూ అందుకు స్ఫూర్తినిస్తున్న సిఐ ఏడుకొండలును అభినందించారు.

జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఇనుప శరీరాలు, ఉక్కునరాలు కలిగిన వందమందిని నాకివ్వండి దేశాన్ని మారుస్తాననేవారని, ఈ మిషన్‌లో లక్షమందిని సిఐ ఏడుకొండలు తయారుచేసిన మీరు సంకల్పిస్తే సమాజంలో తప్పకుండా మార్పొస్తుందని చేసిచూపించాలని కోరారు. మిషన్ వారెక్కడుంటే అక్కడ అవినీతి ఉండదని సార్థకం చేయాలన్నారు. ప్రతీఒక్క 4 ధర్మాలు చేయాలి. మొదటిది కుటుంబాన్ని చూసుకునే వ్యక్తిధర్మం, రెండోది పనిచేసే వృత్తికి చేసే వృత్తిధర్మం, మూడోది అందరికి కలిపిచేసే సామూహికధర్మం, నాల్గవది సమాజాన్ని సక్రమమార్గంలో పెట్టే సామాజికధర్మమని వివరించారు. ఏడుకొండల మిషన్ ఉద్యమం ఇందుకు తోడ్పడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

చివరిగా ప్రజాశ్రేయస్సు, సామాజిక బాధ్యత, మానవ దృక్పథంతో ఇబ్బందులో ఉన్నవారి కుటుంబాల్లో వెలుగునింపాలన్న సదుద్దేశంతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ కె.ఏడుకొండలు ద మిషన్ పేరుతో ప్రారంభించిన మహాయజ్ఞం 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భాన్ని పురస్కరించుకొని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆదివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తా సుఖేందర్‌రెడ్డి విశిష్ట అతిథులు డా. జయప్రకాష్ నారాయణ్, జెడి వి.వి.లక్ష్మీనారాయణ, సీనియర్ పాత్రికేయుడు రవికాంత్‌లతో కలిసి ఈ మిషన్ ఏర్పాటు, అభ్యున్నతికి కారకులైన కె.ఏడుకొండలు తల్లి, తదితరులను ఘనంగా సత్కరించి అభినందించారు.

